# విశ్వకర్మ యోజన పథకానికి ఆన్లైన్ చేసే కులవృత్తి చేతి వృత్తి కళాకారులకు అవగాహన సదస్సు






(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి12) ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద కులవృత్తి చేతి వృత్తి కళాకారుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాన్ని లబ్ధిదారులు తమ వివరాలను ఆన్లైన్ నమోదు చేసుకునేందుకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అధ్యక్షతన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద కులవృత్తి చేతి వృత్తి కళాకారుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాన్ని లబ్ధిదారులు తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకునేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ కులవృత్తులు,చేతివృత్తులు లాభదాయకంగా మార్చడం వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం పై ఏర్పాటు చేసిన ఈ సెమినార్లో పీఎం విశ్వకర్మ యోజన పథకం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. నిరుద్యోగులు సద్వి సద్వినియోగం చేసుకునేలాగా చూడాలని సూచించారు. కుమ్మరి, కమ్మరి, మంగలి, వడ్రంగి, రజక,వడ్డెర, కంసాలి, దర్జీ వంటి చేతివృత్తులపై ఆధారపడి జీవించే వారంతా ఈ పథకం ఆర్థిక సహాయానికి అర్హులు అన్నారు. ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్,రేషన్ కార్డ్ వంటి ధ్రువీకరణ పత్రాలతో సిఎస్సి సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారిని ఎంపిక చేసి శిక్షణ అందించినట్లు చెప్పారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సంజీవరావు మాట్లాడుతూ లబ్ధిదారులకు మొదటి విడుదల లక్ష రూపాయల రుణం మంజూరు ఉంటుందని నిర్ణీత వ్యవధిలో చెల్లించిన వారికి తిరిగి రెండు లక్షల రూపాయలు రుణం మంజూరు ఉంటుందని ఆయన తెలిపారు. మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ బాలానగర్ డిఎఫ్ఓ శివకుమార్ మాట్లాడుతూ పథకం యొక్క ప్రాముఖ్యత మరియు పథకం యొక్క ప్రయోజనాలను పొందేందుకు లబ్ధిదారులు ఆన్లైన్లో తమ వివరాలను నమోదు చేసుకునే విధానం గురించి చేతి వృత్తిదారులకు కళాకారులకు అవగాహన కల్పించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. కె శివరామ ప్రసాద్ అసిస్టెంట్ డైరెక్టర్ మరియు ప్రోగ్రాం కోఆర్డినేట్ పథకం వివరణత్మక ప్రదర్శనను అందించారు మరియు స్కీం లో నమోదు చేసుకోవడానికి దశల వారి విధానాన్ని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇందిరా, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆకుల నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు



దుబ్బాక (వాయిస్ టుడే )న్యూస్ ఫిబ్రవరి 12, సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రోజున హుండీ లెక్కింపును దేవదాయ పరిశీలకుడు, భువనేశ్వర స్వామి దేవాలయం సిద్దిపేట జిల్లా కార్యనిర్వాహణ అధికారి కె. రవి కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు జనవరి 8 నుంచి ఫిబ్రవరి 12 వరకు 36 రోజులకు గాను హుండీలో రూ. 270,809 ఆదాయం వచ్చిందని ఈఓ విశ్వనాథ శర్మ తెలిపారు. అనంతరం ఆలయానికి వచ్చిన హుండీ ఆదాయాన్ని నిజాంపేట బ్రాంచ్ ఏపీజివిబి గ్రామీణ బ్యాంకులో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో చైర్మన్ పూజారి చంద్రం, ఎస్ఐ. భువనేశ్వర్ రావు . ఆలయ ప్రధాన అర్చకులు సాకేత్ శర్మ ,శ్రీనివాస్ శర్మ డైరెక్టర్లు తిరుపతి, మూక్కశ్రీనివాస్, రామేశ్వరం పల్లి ఉప్ప సర్పంచ్ రవీందర్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### – మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని,పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని పిసిసి ప్రధాన కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ అన్నారు . పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ పదో వార్డులో ప్రజా పాలన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలో భాగంగా గృహజ్యోతి పథకంలో పేదలకు 2 00 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇచ్చే భాగంలో సోమవారంరోజు స్థానిక కమిటీ హాల్ లో దరఖాస్తుల పరిశీలనను విద్యుత్ ఉద్యోగుల సమక్షంలో పరిశీలించారు. అర్హులందరికీ ఉచిత కరెంటు అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ పూజిత పూజిత,లైన్మెన్ బాబురావు.పాల్గొన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం



వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 12 మేడిపల్లి : మేడ్చల్ జిల్లా, మేడిపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యక్తి అదృష్టమైన సంఘటన జరిగింది. మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ బొల్లిగూడంకి చెందిన ముద్దుల ప్రశాంతి భర్త, ముద్దుల విజయ్ చక్రవర్తి (39), తండ్రి సాంబశివరావు, గత సంవత్సరం ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాలేదు కానీ మళ్లీ కొన్ని రోజుల తర్వాత తిరిగి వచ్చాడని ఈసారి ఇంట్లో నుండి కూరగాయల షాప్ కు వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లడంతో తిరిగి వస్తాడని అనుకున్నాం కానీ తిరిగి రాలేదని తెలిసిన ప్రాంతాలలో వెతికిన ఆచూకీ తెలియలేదని భార్య ముద్దుల ప్రశాంతి మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆచూకీ తెలిసినవారు మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో తెలియజేయండి అని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని సిఐ గోవిందరెడ్డి తెలిపారు.

## NDCC బ్యాంకు బోధన్ బ్రాంచ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



బోధన్ పట్టణ కేంద్రంలోని NDCC బ్యాంకు ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్యాంకు ఖాతాదారులకు మెరుగయిన సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా OTS స్కీమ్ గురించి రుణ గ్రహీతలకు అవగాహన కల్పించాలని ఎంత మొత్తం మాఫీ అవుతుందో వివరాలు తెలియజేయాలని బ్యాంక్ సిబ్బందికి సూచించారు. OTS స్కీమ్ మార్చి నెల 31 వ తేదీతో ముగుస్తుంది,కావున రుణ గ్రహీతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజక వర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కండేయ మందిరంలో స్వామి వారిని దర్శించుకున్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



బాన్సువాడ : మార్కండేయ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని మార్కండేయ మందిరంలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు పద్మశాలి సంఘ సభ్యులు,మహిళలు,భక్తులు పాల్గొన్నారు.



## వేయి స్తంభాల గుడి కల్యాణ మండపం పనుల పూర్తి

**18 ఏళ్ల తర్వాత ఎట్టకేలకు పూర్వరూపం.. రూ.15 కోట్ల వ్యయం**

**18న ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు.. హోంమంత్రి అమిత్ షా రాక**

హనుమకొండ, ఫిబ్రవరి 12 : హనుమకొండలోని కాకతీయుల కాలం నాటి శ్రీరుద్రేశ్వర స్వామివారి వేయిస్తంభాల గుడి కల్యాణ మండపం పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. ఈ నెల 18న ప్రారంభోత్సవం నిర్వహించాలని కేంద్ర పురావస్తు శాఖ అధికారులు నిర్ణయించారు. ముఖ్య అతిథిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరవుతారని తెలుస్తోంది. వాస్తవానికి ప్రారంభోత్సవాన్ని మార్చిలో ప్రధాని మోదీతో నిర్వహించాలని మొదట నిర్ణయించారు. ఆలోగా లోక్సభ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉండడంతో ముందుగానే ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం భావించింది. కల్యాణ మండపానికి శిల్పులు తుదిమెరుగులు దిద్దుతున్నారు. మండపం పనుల త్వరితగతిన పూర్తి చేసేందుకు స్థపతి బాలక్రిష్ణన్ శివకుమార్ నేతృత్వంలో తమిళనాడుకు చెందిన సుమారు 40 మంది శిల్పులు రేయింబవళ్లు శ్రమించారు.



## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి12) సోమవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు వెంకట పుల్లయ్య అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 2024 సంవత్సరానికి సంబంధించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం లో కార్యవర్గ సభ్యులకు సభ్యత్వ నమోదు చేయడం జరిగింది జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ సేకరించాలని రాష్ట్ర కార్యవర్గ ఎన్నికకు సభ్యత్వాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గెజిటెడ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ఇంజనీరింగ్ కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ టి ఎన్ ఎన్ రవికుమార్ కి మరియు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుమలేష్ కి ప్రాథమిక సభ్యత్వాన్ని ఇవ్వడం జరిగింది సభ్యత్వ నమోదు పుస్తకాలను సంబంధిత అధికారులకు అందజేయడం జరిగింది సభ్యత నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ కోశాధికారి కష్టాల సత్యనారాయణ అసోసియేట్ అధ్యక్షులు దసరా కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు జయ అబ్రహం భద్రాచలం డివిజన్ కార్యదర్శి తిరుపతి రావు వేల్పుల శ్రీనివాస్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు కనకదుర్గ, రమేష్, ప్రొఫెసర్ చిన్నప్పయ్య, రాంబాబు, సాయి నారాయణ, టి వెంకటేశ్వర్లు, ఆనంద్, ముత్తయ్య ,లెలీన, తదితరులు పాల్గొన్నారు



## అలేఖ్యను హత్య చేసిన శ్రీకాంత్‌కి మరణశిక్ష విధించాలి

### అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 12: నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ కేంద్రంలో ప్రేమోన్మాది హంతకుడు శ్రీకాంత్ చేతిలో హత్యకు గురైన అలేఖ్య కు న్యాయం జరగాలని హంతకుడికి కఠినమైన శిక్షలు పడాలని వెంటనే ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితుడికి మరణశిక్ష విధించాలని అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ జిల్లా పట్టణ పక్షాన ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కత్తి నవీన్, ప్రధాన కార్యదర్శి లింగయ్య, సేపూరి సిద్ధార్థ, మారపాక భీమయ్య, కళ్యాణ్, భాను, పరమేష్, నాని, ముఖేష్ తదితర అంబేద్కర్ సంఘ సభ్యులు నిరసన తెలిపారు.

## నిర్మల్ పట్టణంలోని టీఎన్జీవో భవన్లో మానవ హక్కులపైన అవగాహన సదస్సు



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 12: నిర్మల్ పట్టణంలోని టీఎన్జీవో భవన్లో మానవ హక్కుల పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి మానవ హక్కుల సంఘం పరిరక్షణ కమిటీ చైర్మన్ హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ మహమ్మద్ సాహిల్ ఖాన్ మరియు రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ ఎంఏ సలీం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు నిర్మల్ జిల్లా మరియు ఆదిలాబాద్ జిల్లా మరియు జగిత్యాల జిల్లా నిజామాబాద్ జిల్లా మొదలగు జిల్లాలలో కార్యవర్గ అధ్యక్షులు కార్యదర్శులకు మరియు సభ్యులకు హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ ఐడి కార్డును మరియు ప్రశంస పత్రాలను అందజేయడం జరిగినది.అలాగే ఇట్టి కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం 2005 పైన కూడా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ హైదర్ పత్రికా ముఖముగా తెలియజేశారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడం జరిగినది.

## ఆలేరు ఎమ్మెల్యేకు ఆటో కార్మికులు పాలాభిషేకం

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి కొండపైకి ఆటోలు పంపిస్తున్న దేవుడు ఆలేరు ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్నకి పాదాభివందనాలు తెలియజేస్తూ సోమవారం రోజు మా 300 వందల కుటుంబాలని ఆదుకున్న దేవుడు బీర్ల ఐలన్న అని,యాదగిరిగుట్ట బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి,అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్,భరత్ గౌడ్, సలాం,అధ్యక్షులు గడ్డమీది దేవేందర్,మొగులయ్య, కొమ్మ గాని సత్యం,బాలరాజు,శ్యామ్ స్వామి, కోల వెంకటేష్ గౌడ్, చాంద్ పాషా, మైస గౌడ్,సంతోష్, రాజేష్,రాము, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

